# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 05-12-2025 పేజీలు : 8





## పంచాయతీ ఎన్నికలు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

వీడియో కాన్ఫరెన్స్ సమీక్షి ఎన్నికల సంఘం కమీషనర్

8 లో..



# ఆమెదే తీర్పు..

వరంగల్,నవంబర్ 4 :

పంచాయతీ ఎన్నికలతో గ్రామాల్లో రాజకీయాలు రంజుగా మారుతున్నాయి. జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మహిళా ఓటర్ల తీర్పే గెలుపోటములపై ప్రభావం చూపనుంది. జిల్లాలో మూడు విడతల్లో జరిగే ఎన్నికల్లో తొలి విడత నామినేషన్ల ఘట్టం ముగిసి బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచార బాట పట్టారు. రెండో విడతలో ఉపసంహరణలు కొనసాగుతున్నాయి. మూడో విడతలో నామినేషన్లు శుక్రవారంతో ముగుస్తాయి. బరిలో ఎవరు నిలిచిన మహిళా ఓటర్లు కీలకంగా ఉండడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకంటే అభ్యర్థులు వ్యక్తిగతంగా మహిళలను ఆకట్టుకునే విధంగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. పంచాయతీ ఎన్నికల్లో పార్టీల ప్రభావంకంటే అభ్యర్థుల వ్యక్తిగత ఇమేజ్ ప్రభావమే ఎక్కువగా ఉండడంతో మహిళా ఓట్లు ఎవరు కైవసం చేసుకుంటారని చర్చ కూడా గ్రామాల్లో ఉంది. మరోవైపు మహిళా రిజర్వు స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో కూడా మహిళా అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

# బీజేపీ ఆందోళన ఉద్రిక్తం..

## నాయకుల్ని ఈడ్చికెళ్లిన పోలీసులు

- పోలీసుల దౌర్జన్యం, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన శివనగర్
- ఇది చేతకాని ప్రభుత్వం.. పోలీసు రాజ్యం
- సమస్యలపై పోరాడితే అరెస్టులా
- కేంద్ర ఇచ్చిన స్మార్ట్ నిధులు ఏమయ్యాయి
- మంత్రికి కమీషన్ల మీద ఉన్న శ్రద్ధ సమస్యలపై లేదు
- కనీసం పట్టించుకోని మంత్రి సురేఖ
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- శివనగర్ వాటర్ ట్యాంక్

అండర్ డ్రైనేజీ పనుల వద్ద బీజేపీ నిరసన

2 లో..






## గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :

రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

మిగతా 6లో...

# బీజేపీ ఆందోళన ఉద్రిక్తం...నాయకుల్ని ఈడ్చికెళ్లిన పోలీసులు

- పోలీసుల దౌర్జన్యం, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన శివనగర్
- ఇది చేతకాని ప్రభుత్వం.. పోలీసు రాజ్యం- సమస్యలపై పోరాడితే అరెస్టులా
- కేంద్ర ఇచ్చిన స్మార్ట్ నిధులు ఏమయ్యాయి- మంత్రికి కమీషన్ల మీద ఉన్న శ్రద్ధ సమస్యలపై లేదు
- కనీసం పట్టించుకోని మంత్రి సురేఖ- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- శివనగర్ వాటర్ ట్యాంక్ అండర్ డ్రైనేజీ పనుల వద్ద బీజేపీ నిరసన



**వరంగల్ సిటీ, డిసెంబర్ 04(ప్రజాజ్యోతి):** అండర్ డ్రైనేజీ పనుల జాప్యంపై బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. గురువారం శివనగర్ వాటర్ ట్యాంక్ ప్రాంతంలో జరుగుతున్న అండర్ డ్రైనేజీ పనుల వద్ద బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టింది. బీజేపీ మండల అధ్యక్షుడు మహ్మద్ రఫీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యంపై, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రికత్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. ఆందోళన విరమించాలని కోరగా అధికారులు వచ్చి పనుల పూర్తిపై హామీ ఇస్తేనే విరమిస్తామని పట్టుబట్టారు. భారత్ మాతాకీ జై.. అధికారులు నిర్లక్ష్యం నశించాలని నినాదాలు చేయడంతో బీజేపీ శ్రేణులను పోలీసులు బలవంతంగా ఈడ్చికెళ్లారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్‌తో పాటు ఇతర నాయకులను బలవంతంగా లాక్కెళ్లి పోలీసు వాహనంలో ఎక్కించారు. దీంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ప్రాంతంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. నాయకులను బలవంతంగా పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఇరువైపులా నిలిచిపోయిన ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడితే దౌర్జన్యం చేయడమేకాక, అక్రమంగా అరెస్టు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పోలీసు రాజ్యం సాగిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు పాలన చేతకాదని, సమస్యల పరిష్కారం కోసం ప్రజలు రోడ్లమీదకు వస్తే.. పోలీసులతో అక్రమ కేసులు పెట్టించి, దౌర్జన్య కాండ కొనసాగిస్తోందని ధ్వజమెత్తారు. ఐదేళ్ల నుంచి నత్తనడకన సాగుతున్న శివనగర్ అండర్ డ్రైనేజీ పనులు ఇంకెప్పుడు పూర్తి చేస్తారని, ప్రజలు నరకయాతన పడుతున్నా పట్టించుకోరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి కొండా సురేఖ కనీసం ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపించారు. మంత్రికి కమీషన్ల మీద ఉన్న శ్రద్ధ సమస్యల్ని పరిష్కరించడంలలో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీ పనుల జాప్యంతో నర్సంపేట నుంచి ఖమ్మం వెళ్లే రహదారిలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. చిన్నపాటి వర్షం పడిందంటే చాలు శివనగర్ నీటమునిగి కాలనీవాసులు అనేక పాట్లు పడుతున్నారని వెల్లడించారు. సరైన దారిలేక తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, వాహనదారులు ఆస్పత్రి పాలవుతున్నారని వాపోయారు. సురేఖను ఓట్లేసి గెలిపిస్తే ఆమె గడీని దాటి రావడం లేదని విమర్శించారు. వరంగల్‌లో ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించిన దాఖలాలు లేవని, కనీసం వరంగల్ బస్టాండ్‌ను కూడా నిర్మించలేని దుస్థితిలో మంత్రి సురేఖ ఉండడం ఈ ప్రాంత దురదృష్టమన్నారు. మరోవైపు కేంద్రం భారీగా స్మార్ట్ సిటీ కింద నిధులు విడుదల చేసినా అభివృద్ధి పనులు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా శివనగర్ అండర్ డ్రైనేజీ పనుల్లో వేగం పెంచి త్వరలోనే పూర్తి చేయాలని లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గంట రవికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, గడల కుమార్, మాచర్ల దీన్ దయాళ్, జిల్లా నాయకులు బైరి శ్యామ్, ఆడేపు వెంకటేష్, మార్టిన్ లూథర్, బైరి నాగరాజు, మండల నాయకులు వైట్ల గణేష్, సూర శ్రీనివాస్, తమ్మిశెట్టి క్రాంతి, తాళ్ళపెల్లి శ్రీను, నవీన్, సురేందర్, మార్తా ఉష రాణి, సుజాత మరియు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నిరుద్యోగ,యువతను, విద్యార్థులను మోసగించిన ప్రజా ప్రభుత్వం

**ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటాం :**

**నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్వి కన్వీనర్ సదిరం వినయ్,పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్**



**నర్సంపేట డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి):** నర్సంపేట పట్టణ బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు దేవోజు హేమంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేసిఆర్ హయాంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే శంకుస్థాపనలు ప్రారంబోత్సవలు చేస్తున్నారు అని తప్ప కొత్తగా నర్సంపేట నియోజకవర్గానికి మిరు ఇచ్చిన నిధులు ఎమిలేవు అని అన్నారు..మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గంలోని పేద విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రతిష్టాత్మకమైన మెడికల్ కాలేజీ తొ పాటు నర్సింగ్ కాలేజీ సైనిక్ స్కూల్ అన్ని మండల కేంద్రాల్లో ఎస్ సీ, బీసీ,ఎస్ టీ మైనారిటీ గురుకుల పాఠశాలలు కళాశాలలు నర్సంపేట పట్టణంలో అన్ని వర్గాల విద్యార్థులకు సంక్షేమ హాస్టళ్లు తిసుకొని వచ్చి నర్సంపేట నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తిర్చిదిద్దినటువంటి ఘనత మా నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ది అని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భ్రుతి మహిళా విద్యార్థులకు స్కూటీలు 5 లక్షల రూపాయల విద్య భరొస కార్డు ఇస్తామని మోసం చేసిన రేవంత్ రెడ్డి ని తప్పకుండా రేపటి ముఖ్యమంత్రి పర్యాటనను బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో అడ్డుకుంటామని తెలిపారు.పెండింగ్ లో ఉన్న ఫీజురీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో నెలకొన్నాయి అన్నారు ..విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ కాకపోవడం వల్ల పై చదువులకు వెళ్ళడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ,పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసె వరకు బిఆర్ఎస్వీ తరుపున మా పోరాటం ఆగదు అని తెలియజేశారు .రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నిరుద్యోగులు ,విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బానోతు ప్రవీణ్, బానోతు జీవన్,భూక్య ప్రశాంత్, మంకిడి సూర్యప్రకాష్,మంకిడి వికాస్, మంకిడి వెంకటేష్, హరీష్, సోలం శ్రీకాంత్,శివశంకర, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి తో వృత్తి విద్యా కోర్సుల ప్రతిభ పత్రాలు అందజేత



**ఎల్కతుర్తి డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండలం లోని ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బ్యూటీ మరియు వెల్నెస్ మరియు మీడియా మరియు ఎంటర్టైన్మెంట్ విభాగంలో ఇంటర్న్షిప్ పూర్తిచేసిన విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రతిభ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,వృత్తి విద్యా కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యతో పాటు ఈ కోర్సు పూర్తిచేసిన వారికి ప్రభుత్వం కూడా వృత్తి విద్య కోర్సులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని విద్యార్థులు విద్యతోపాటు మారుతున్న కాలానుగుణంగా తమను తాము అభివృద్ధి చేసుకుంటూ సామాజిక అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ గారు, ఏ ఎం ఓ మదన్మోహన్ ఒకేషనల్ టీచర్స్ శివకుమార్, కృష్ణవేణి మరియు పిఆర్టియు జిల్లా మండల బాధ్యులు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# "చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ"..లో ఉద్యోగ అవకాశాలు




**సంగెం,డిసెంబర్04(ప్రజాజ్యోతి):** చేయూతస్వచ్ఛంద సేవాసంస్థలో(ఏడబ్ల్యూడి) ప్రాజెక్టులోసంగెం, పర్వతగిరి,వర్ధన్నపేట, రాయపర్తి,మండలలో పనిచేయుటకు 30మంది స్త్రీ పురుషులు ఫీల్డ్ కో-ఆర్డినేటర్స్ కావలెను. విద్యాఅర్హతలు ఇంటర్ డిగ్రీ ఆపైన అర్హత గల అభ్యర్థులు తమ బయోడేటాతో నేడు ఉదయం10-30లకు అన్నారం రోడ్డు తొర్రూరు ఆఫీసు నందు హాజరు కావలెను.సాలారీ15000/-వయసు20నుండి 25 సంవత్సరాలు.ఆఫీస్ అడ్రస్.చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ.అన్నారం రోడ్డు తిరుమల ఫంక్షన్ హాల్ ముందు తొర్రూర్ మహబూబాబాద్ జిల్లా వివరాలకు 9912478200ను సంప్రదించగలరు

# ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే అందుకే పవన్ కళ్యాణ్ వాక్యాలపై రాద్ధాంతం

**నియోజకవర్గ ఇన్చార్జి శివకోటి యాదవ్**

**నర్సంపేట డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట ఇటీవల పవన్ కళ్యాణ్ దిష్టి" అనే మాటలని వక్రీకరిస్తూ ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నటువంటి విమర్శలని జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం.ప్రజల దృష్టిని మరల్చడానికే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక,తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై తీవ్ర రాద్ధాంతం చేస్తున్నారు.. – నియోజకవర్గ ఇన్చార్జ్ శివకోటి యాదవ్ఇటీవల జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్"ఏదైతే కోనసీమ ప్రాంతంలో రైతుల ఉద్దేశించి ప్రసంగిస్తున్న సమయంలో తన నోటి నుంచి జాలు వారిన "దిష్టి" అనే పదాన్ని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు వక్రీకరిస్తూ ఉద్దేశపూర్వకంగా పవన్ కళ్యాణ్ పై తీవ్ర విమర్శలతో ముకుమ్మడి దాడి చేయడాన్ని జనసేన పార్టీ తరపున ఖండిస్తున్నామని ఆ పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మేరుగు శివకోటి యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలను ప్రశ్నిస్తూ.. అసలు పవన్ కళ్యాణ్ మాట్లాడిన వాక్యలలో " కోనసీమ పచ్చదనం గురించి తెలంగాణ నాయకులు కూడా గొప్పగా మాట్లాడేవారు, కానీ ఎవరి దిష్టి తగిలిందో ఈరోజు కొబ్బరి చెట్లు మొండెంగా మారాయి" అన్నారు. అంతేగాని ఈ వాక్యలలో అసలు పవన్ కళ్యాణ్ ఎక్కడ తెలంగాణ ప్రాంతాన్ని గాని,తెలంగాణ ప్రజలను కానీ,కావాలని ఎవరిని గాని ఉద్దేశించి కక్షపూరితంగా దిగజారి మాట్లాడినారా? తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు తమ గుండెల మీద చేయి వేసుకొని చెప్పాలన్నారు. లేదంటేఅన్నింటికీ కాలమే సమాధానం చెబుతుందన్నారు.అలాగే ఈ విషయం ప్రజలు లేవనెత్తిన అంశం కాదని,విద్వేషం కాదని,ప్రజల మధ్య చిచ్చు పెట్టే విషయం కూడా కాదని మరి కాంగ్రెస్ పార్టీ నేతలే ఎందుకు ఈ విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నారని ప్రశ్నించారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇలాగే పవన్ కళ్యాణ్ పై అడ్డగోలుగా మాట్లాడితే ఒకసారి ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ఎలా పతనం అయిందో తిరిగి ప్రత్యక్షంగా చూడాలని,వారు చేస్తున్న పాపులు కదిపే రాజకీయం ఏదైతే ఉందో తప్పకుండా వారి రాజకీయ భవిష్యత్తుకి సమాధి కట్టబోతుందని ఈ సందర్భంగా జనసేన పార్టీ తరపున హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు,గంగుల రంజిత్,షేక్ హుస్సేన్, బొబ్బ పృథ్వీరాజ్,కన్నం అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.




# రేగొండలో ప్రజా సంగమ యాత్ర ప్రజలకు మరింత చేరువవుతున్న సర్పంచ్ అభ్యర్థి కొలెపాక వజ్ర-బిక్షపతి

**ప్రజాజ్యోతి రేగొండ డిసెంబరు 4:** రేగొండ గ్రామ పంచాయతీ 8వ వార్డులో సర్పంచ్ అభ్యర్థి కొలెపాక వజ్ర%-%బిక్షపతి తన ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేశారు.ప్రతి ఇంటినీ సందర్శిస్తూ స్థానిక ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి అవసరాలు, సమస్యలు, గ్రామంలో ఎదురవుతున్నసమస్యలపైసమగ్రంగాతెలుసుకుంటున్నారు.ప్రజల తో నేరుగా మాట్లాడుకుంటూ, వారి అభిప్రాయాలను క్షుణ్ణంగా వినడంద్వారా ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకుంటున్నారు.గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని, రేగొండను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా పనిచేస్తానని బిక్షపతి హామీ ఇచ్చారు.గ్రామంలో మంచి రహదారులు, శుద్ధమైన మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల పారదర్శక అమలు, స్వచ్ఛమైన పాలన, కోతులు,కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడడం తన ప్రాధాన్యాలుగా ప్రకటించారు.రాబోయే ఎన్నికల్లో గ్రామానికి అభివృద్ధి దిశగా నడిపించే శక్తివంతమైన నాయకత్వం అవసరమని సూచిస్తూ,కత్తెర చిహ్నానికి తమ విలువైన ఓటును నమోదు చేయాలని వజ్ర-బిక్షపతి ప్రజలను కోరారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో ప్రజా సంగమ యాత్రను మరింత వేగంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



# విద్యార్థినివిద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ చేసిన "డాక్టర్ పుల్ల రఘురాంరెడ్డి"



**సంగెం,డిసెంబర్04(ప్రజాజ్యోతి):** మండలంలోని ఏల్గూర్ రంగంపేట గ్రామానికి చెందిన వికారాబాద్ మూలాలు కలిగిన ప్రసిద్ధ కార్డియాలజిస్ట్ డా.పుల్ల రఘురాంరెడ్డి తన తండ్రి పుల్ల వెంకటరెడ్డి 50వ వర్ధంతి సందర్భంగా విద్యార్థులందరికీ స్పోర్ట్స్ డ్రెస్‌లు అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు.50సంవత్సరాల క్రితం రైల్లో జరిగిన ప్రమాదంలో మరణించిన తన తండ్రి అంత్యక్రియలను అప్పట్లో ఎలుగూరు రంగంపేట గ్రామస్తులు ని ర్వ హిం చి నం ద ు కు కృతజ్ఞతగా,డా.రఘురామిరెడ్డి ప్రతి సంవత్సరం గ్రామాన్ని సందర్శించే పరంపరను కొనసాగిస్తున్నారు.ఇదే నేపథ్యంలో,ఈ ఏడాది దసరా సెలవులకు ముందుగా యుఎస్ఏ నుండి వికారాబాద్ చేరుకుని,అక్కడి నుండి కారులో గురువారం రోజున ఎలుగూరు రంగంపేట గ్రామానికి వచ్చారు.ఈ సందర్భంగా ఎలుగూరు రంగంపేట పాఠశాల ఆవరణలో మహిళా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జరుగుతున్న బతుకమ్మ వేడుకలలో విద్యార్థుల ఆటపాటలను చూసి ఆనందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు డా.పుల్ల రఘురాంరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# రెబల్స్ కు బుజ్జగింపులు జిల్లాలో వేడెక్కిన రాజకీయాలు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి పెరిగింది.రెబల్స్ వేసిన నామినేషన్ల ఉపసంహరణకు ఆయా పార్టీ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. కాగా ములుగు జిల్లాలో రెండవ విడత నామినేషన్లు వేసిన ములుగు,మల్లంపల్లి, వెంకటాపూర్ మండలాలలో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీల ప్రధాన అభ్యర్థులతో పాటు రెబల్ అభ్యర్థులు సైతం నామినేషన్లు వేయడం జరిగింది.ఆయా పార్టీల అభ్యర్థులతో పాటు రెబల్స్ కూడా నామినేషన్లు వేయడంతో పలు గ్రామాల్లో గట్టి పోటీ నెలకొంది.అధికార, ప్రతిపక్ష నేతలు రెబల్స్ ను బుజ్జగించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.ఈసారి తప్పుకో భవిష్యత్తులో అవకాశం ఇస్తాం అంటూ ఒప్పించే ప్రయత్నాలు సాగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో స్వతంత్రులు బలంగా ఉండటం రాజకీయ సమీకరణాలను మార్చుతోంది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డాక్టర్ గోపాల్

**కన్నాయిగూడెం డిసెంబర్ 4( ప్రజా జ్యోతి):** కన్నాయిగూడెంములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లో కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశానుసారము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు,కన్నాయి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించినారు. కన్నాయి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేసే ఉద్యోగులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ, సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని, లేనియెడల సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయని సిబ్బందిని హెచ్చరించారు. ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగులకు డ్యూటీ రోస్టర్ వేసి దాని ప్రకారంగా ప్రతి ఒక్క ఉద్యోగి విధినిర్వహణ నిర్వహించాలని, రికార్డులను రిజిస్టర్ లను పరిశీలించి పెర్ఫార్మన్స్ పనితీరును మెరుగుపరుచుకోవాలని అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను 100% చేయాలని తెలిపారు. సమావేశ అనంతరం ఆరోగ్య కేంద్రంలోని మందుల గదిని ఇన్ పేషెంట్ వార్డులను సందర్శించి వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకుని, ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్, పవన్ కుమార్,శ్రీకాంత్, మధుకర్, గిరిబాబు, సుజాత,రమణకుమారి మరియు హెల్త్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



# తడి పొడి చెత్తను వేరుగా అందించాలి

**- కార్పొరేటర్ పల్లం పద్మ రవి**

**వరంగల్ సిటీ, డిసెంబర్ 04(ప్రజాజ్యోతి):** ప్రజలు తమ ఇంటిలోని తడి, పొడి చెత్తను శానిటేషన్ సిబ్బందికి వేరువేరుగా అందించాలని 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి కోరారు. గురువారం స్థానిక 32వ డివిజన్ లో తడి పొడి చెత్త వేరు చేయుటకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, కార్పొరేటర్ చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పల్లం పద్మ మాట్లాడుతూ గ్రేటర్ లో ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దడానికై పట్టుదలతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్పొరేషన్ నుండి వచ్చిన చెత్త బుట్టలను ఇస్తూ తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇస్తే దాని ద్వారా కార్పొరేషన్ అధికారులు బయో గ్యాస్ మరియు ఎరువును తయారు చేసి వినియోగంలోకి తెస్తున్నట్లు తెలిపారు. అందుచే ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జవాన్ సారంగపాణి, కిరణ్ రాము, బాలు, ఓటీ మమత మరియు డివిజన్ పెద్దలు ఊరుగొండ శంకర్, జ్యోతి ఆయగారమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బెస్తగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మడే భీమేశ్వరి

**- పార్టీ నాయకుల సమక్షంలో నామినేషన్ దాఖలు**



**వెంకటాపురం,డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆఖరి దశ రెండవ రోజు నామినేషన్ ప్రక్రియలో భాగంగా బెస్తగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున గురువారం నామినేషన్ దాఖలు చేసిన మడే భీమేశ్వరి.కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్,యువ నాయకులు బాలసాని వేణు ఆధ్వర్యంలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ కార్యకర్తల సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందించడం జరిగింది.అలాగే బెస్తగూడెం గ్రామ పంచాయతీలోని మూడవ వార్డు సభ్యురాలుగా కాంగ్రెస్ పార్టీ తరఫున వంకాయల సమ్మక్క నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పెషల్ పార్టీ సిబ్బందితో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

**- సిబ్బంది ఎదురుకుంటున్న సమస్యలపై స్పందించిన ఎస్పీ - సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ**

**- ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాధ్ కేకన్**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్ గురువారం జిల్లా స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.సిబ్బంది సంక్షేమం,భద్రత,ఉద్యోగ కార్యాచరణ వంటి అంశాలపై సమావేశం జరిగింది.స్పెషల్ పార్టీ సిబ్బంది విధుల్లో ఎదుర్కొనే సవాళ్లు, ఆపరేషనల్ అవసరాలు,ఫీల్డ్ లో కలుగే ప్రతికూల పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎస్పీ సిబ్బందితో వివరంగా చర్చించారు.అనంతరం సిబ్బంది ఆరోగ్యం,భద్రత, విశ్రాంతి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టితో చూస్తామన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. స్పెషల్ పార్టీ జిల్లా భద్రతలో అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని,ఫీల్డ్ లెవెల్ లో అవసరమైన సహకారం, సౌకర్యాలు అందించడం జరుగుతుందని,తగు శిక్షణ,రక్షణ సామగ్రి కల్పించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని జిల్లాలోని సిబ్బంది అందరం ఒకేజట్టుగా పనిచేయాలని అన్నారు. సిబ్బంది తెలిపిన సమస్యలు, అభ్యర్థనలకు వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు.సిబ్బందితో సమావేశానంతరం రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆపరేషన్స్ తిరుపతిచే సిబ్బంది సంక్షేమం భద్రత దృష్ట్యా తగినజాగ్రత్తలు తీసుకోవాలని వారికి ఎటు వంటి సమస్య వచ్చిన నేరుగా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# తిరుమలగిరి గ్రామంలో ఎన్నికల శాంతి భద్రతలపై ఎస్సై రాజేష్ అవగాహన సమావేశం





**ప్రజాజ్యోతి రేగొండ డిసెంబర్ 4:** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రేగొండ పోలీస్ స్టేషన్ ఎస్సై కె. రాజేష్ తిరుమలగిరి గ్రామంలో గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికలు శాంతియుతంగా జరుగేందుకు ప్రతి పౌరుడు సహకరించాలని ఆయన కోరారు.ఎస్సై రాజేష్ మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున అందరూ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. మద్యం సరఫరా, అక్రమ రవాణా, డబ్బు పంపిణీ వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలను పోలీసు శాఖ కఠినంగా పర్యవేక్షిస్తోందని, అలాంటి చర్యల్లో పాల్గొనేవారిపై ఎలాంటి రాజీ లేకుండా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.సోషల్ మీడియాలో అపవాదాలు, ప్రేరేపించే పోస్టులు, తప్పుడు ప్రచారం పూర్తిగా నేరమని స్పష్టం చేశారు. ప్రచార వాహనాలు, బ్యానర్లు, లౌడ్‌స్పీకర్లు వంటి వాటిని నియమాల ప్రకారం మాత్రమే ఉపయోగించాలని అభ్యర్థులు, కార్యకర్తలకు సూచించారు. నిర్ణీత సమయాల్లోనే ప్రచారం చేయాలని, ఇతర పార్టీ కార్యకర్తలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని చెప్పారు.గ్రామంలో శాంతి, సామరస్యం కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యతని గుర్తుచేసిన ఎస్సై రాజేష్, ఎన్నికలు స్వేచ్ఛా-సమానంగా జరిగేందుకు పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి**



**తరిగొప్పుల డిసెంబర్ 4 ప్రజాజ్యోతి :** డీసీసీ అధ్యక్షురాలు లకవత్ ధన్వంతి ఆదేశాలు, జనగామ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు తరిగొప్పుల మండలానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల జాబితా అధికారికంగా విడుదలైంది. ఈ సందర్భంగా తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి, పార్టీ బలం కోసం కాంగ్రెస్ అధికారిక అభ్యర్థులనే ప్రజలు గెలిపించాలని కోరారు. పార్టీకి వ్యతిరేకంగా లేదా తిరుగుబాటు ధోరణిలో పోటీలో ఉన్న వారు వెంటనే నామినేషన్లు ఉపసంహరించుకోవాలని సూచించారు. పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.అలాగే తరిగొప్పుల మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు తరిగొప్పుల నుండి అర్జుల జ్యోతి రెడ్డి (ఓసి), అక్కరాజుపల్లి నుండి తాటి శ్రీనివాస్ (ఎస్సి%-%మాల), నర్సాపూర్ నుండి కొండ్ర తార (ఎస్సి%-%మాల), అబ్దుల్ నాగారం నుండి కావటి సుధాకర్ (బిసి%-%ముదిరాజు), బొంతగట్టు నాగారం నుండి నామ్ బాలయ్య (బిసి%-%కాపు), బొత్తలపర్రె నుండి మూడవత్ దేవేందర్ (ఎస్టి), అంకుషాపూర్ నుండి బైకాని రమ (బిసి), వాచ్య తండా నుండి భూక్య లక్ష్మీ (ఎస్టి), పోతారం నుండి సుంకు అంజయ్య (బిసి), సోలిపురం నుండి దండెం ప్రకాశం (ఎస్సి), మాన్సింగ్ తండా నుండి కత్తుల కొమరయ్య (బిసి), భోజ్యు తండా నుండి లౌడియా సుగుణ నాయక్ (ఎస్టి), జాల్ భాయ్ తండా నుండి సభావతి అల్వతి నాయక్ (ఎస్టి), మరియాపురం నుండి ఇరువ సుజాత రెడ్డి (ఓసి), కొత్త తండా నుండి బానోత్ భీమ్ చంద్ (ఎస్టి) జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారికంగా బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులనే గెలిపించండి అన్ని తెలిపారు.

# సూర్యతండ గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ గా భనిషా నాయక్



**రాయపర్తిడిసెంబర్4(ప్రజాజ్యోతి):** వరంగల్‌జిల్లా రాయపర్తిమండలంలోని సూర్యతండకాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవసర్పంచ్అభ్యర్థిగా మునావత్ భాషా నాయక్,నీ గ్రామస్తులంతా కలిసి గ్రామ సర్పంచ్ గా మునావత్ భానిష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామములో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారం అందిస్తూ గ్రామములో మంచి పేరు సంపాదించుకున్న మునావత్ నాయక్ గా సేవ కార్యక్రమాలు చేపడుతుండగా గ్రామస్తులంతా ఏకమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బానిస నాయక్ మాట్లాడుతూ తండాలో మంచినీటి సౌకర్యం రోడ్లు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తూ మండలంలో ఆదర్శ తండాగా నిర్మాణం చేపడతానని ప్రజలకు హామీ ఇచ్చారు. నాకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఓటర్ కి ప్రజలకి నాయకులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# వ్యాయామ ఉపాధ్యాయుడు సుప్రశంసించిన రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్





**వర్ధన్నపేట, డిసెంబర్ 4(ప్రజా జ్యోతి):** నవంబర్ 29వ తేదీ నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు రాజన్న సిరిసిల్ల పట్టణంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ జూనియర్స్ 18సం వాలీబాల్ పోటీలో రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు బాలికల ఎంపిక కమిటీ సభ్యుడిగా విధులు నిర్వర్తించి ప్రతిభ కనపరిచిన క్రీడారిణిలతో తెలంగాణ బాలికల జట్టును ఎంపిక చేసిన ల్యాబర్తి పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు జలగం రఘువీరును రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జెల రమేష్ బాబు, కార్యదరి హన్మంత్ రెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ శ్రీకుమార్, సరిసిల్ల జిల్లా జిల్లా యువజన, క్రీడా అభివృద్ధి అధికారి రామదాసు,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నల్ల మల్లారెడ్డి కోశాధికారి రాజు అభినందనలు తెలిపారు.ఈ ఎంపిక కాబడిన తెలంగాణ జట్టు ఈ నెల 16నుండి 21వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్ర చీరవ లో జరుగు జాతీయ స్థాయి పోటీలో పాల్గొననున్నట్లు జె.రఘువీర్ తెలిపారు.

# గ్రామ పాలనా అధికారుల జిల్లా కమిటీ ఎన్నిక

**ఏకగ్రీవంగా అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక**





**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** గ్రామ పరిపాలన అధికారుల జిల్లా కమిటీని బుధవారం కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని ఓ వేడుకల మందిరంలో తెలంగాణ గ్రామ పాలనా ఆఫీసర్స్ అసోసియేషన్ (టి.జి.పి.ఓ.ఏ) జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా జగ్గం కృష్ణ, జిల్లా కార్యదర్శిగా బురక వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కె.విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా కె. సూర్య ప్రకాష్, జి. అనూష, కోశాధికారిగా ఎలిశాల రాము, సాంస్కృతిక కార్యదర్శిగా వనలేశ్వర్ ను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా రాఘవ రెడ్డి, స్వప్న, సత్యనారాయణ, నజీర్, నాను రాజు, ఎం. శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత చేరువగా ఉంటూ సేవలందించాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరిస్తూ, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. విధుల్లో నిబద్ధతతో, సేవాభావంతో పనిచేయాలని గ్రామ పాలనా అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల బాధ్యులు, నాయకులు, రాష్ట్ర సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# గణపురం గ్రామ అభివృద్ధి మా లక్ష్యం

### కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కటుకూరి రాధిక శ్రీనివాస్



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 4:**
గణపురం మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారానికి సంబంధించి రెండో రోజు కావడంతో గణపురం మండల కేంద్రమైన గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కటుకూరి రాధిక శ్రీనివాస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఎన్నికల్లో గెలిపించి గ్రామ సర్పంచ్ గా తనను అవకాశం ఇవ్వాలని గణపురం గ్రామ పంచాయతీ ఓటర్లను కటుకూరి రాధిక అభ్యర్థించారు. ఈ సందర్భంగా కటుకూరి రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ గణపురం మండలంలోని అతిపెద్ద గ్రామపంచాయతీ అని తమను గణపురం సర్పంచ్ అభ్యర్థిగా ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే మండల కేంద్రాన్ని అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోయి అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఇంతకుముందు తమ కుటుంబం రాజకీయాల్లో ఉన్నామని గ్రామం తో పాటు మండల వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేశామని ఆపదలో ఉన్న అనేక మందిని ఆదుకున్నామని తమకు తోచిన సహాయ సహకారాలు అందించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పదవులు ఉన్న లేకున్నా గణపురం గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహించామని అన్నారు.

# బుద్దారం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాంగ్రెస్ లో చేరిక



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 4:**గణపురం మండలం బుద్దారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొమురాజు భద్రయ్య భూపాలపల్లి ఎమ్మెల్యే సత్తన్న చేస్తున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీ లో చేరిక భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి ముగ్గురు సస్పెండ్



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 4:**
గణపురం మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ గంధం ఉధాకర్, గంధం విజేందర్, పిరుమండ్ల రాజయ్యను పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినందున మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు బి ఆర్ స్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి వారి ముగ్గురిని బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు పైనాల వెంకటేష్ మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య ధరం సోత్ రమేష్ ఈర్ల సారయ్య బొబ్బల సాంబయ్య శివరాత్రి గణేష్ ఎగటి దేవేందర్ బి ఆర్ స్ సర్పంచ్ తాజా అభ్యర్థి తోట రాకేష్ తాజా వార్డ్ మెంబర్ల అభ్యర్థులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :**
రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో మొదటి దశ పోలింగ్ కి కావాలిసిన బ్యాలట్ పత్రాలను సంబంధిత ఎంపీడీఓ లకి అందజేశారు. స్ట్రాంగ్ రూమ్ లో జరిగిన ఈ ప్రక్రియని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దశలో చిల్పూర్, ఘనపూర్, రఘునాథపల్లి, జఫర్గడ్, లింగాల ఘనపూర్ మండలాల్లో జరగనున్న ఎన్నికలకు అవసరమయ్యే బ్యాలెట్ పత్రాలను, స్టేషనరి సామాను ను సంబంధిత ఎంపీడీవోలకు అందించామన్నారు. ఎంపిడిఓ లు తమ మండల పరిధిలో ఎన్నికలు జరగబోయే గ్రామపంచాయితీ వారిగా పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య కు ఫారం 09 ఆధారంగాఆర్ ఓ - 2 కు ఓటరు జాబితాలోని ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా కేటాయించాలని సూచించారు. ఆర్ ఓ - 2 ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బందికి ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వాళ్లు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం అందుబాటులో ఉంటుందని, మొదట విడత ఎన్నికలు జరిగే 5 మండలాల ఎంపిడిఓ కార్యాలయం యందు ఈ నెల 9న వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆ మండలాలలో ఓటరు గా నమోదు అయిన వారు తమ ఎన్నికల నియామకం పత్రం, ఓటరు గుర్తింపు కార్డు లేదా ఏదైనా గుర్తింపు కార్డు జిరాక్స్ ను ఫారం 14 కు జత చేసి సంబంధిత ఎన్నికల అధికారి అందచేయాలన్నారు.

# వాట్సాప్ గ్రూపుల్లో ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై కఠిన చర్యలుకొత్తపల్లిగోరి ఎస్సై దివ్య హెచ్చరిక

**ప్రజాజ్యోతి కొత్తపల్లిగోరి డిసెంబర్ 4:**
గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అమల్లో ఉన్న ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని వాట్సాప్ గ్రూపుల నిర్వాహకులు (అడ్మిన్లు) అప్రమత్తంగా ఉండాలని కొత్తపల్లిగోరి ఎస్సై ఎస్. దివ్య తెలిపారు.ఎన్నికలకు వ్యతిరేకంగా లేదా నియమావళిని ఉల్లంఘించే విధంగా ఎవరు పోస్టులు చేసినా, వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌పై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల ద్వారా అపవాదాలు, ప్రేరేపించే సందేశాలు, రాజకీయ ప్రచారం అనుమతి లేని రూపంలో పంచడం పూర్తిగా నిషేధమని గుర్తుచేశారు.అలాగే గ్రామంలో మైకులు, డీజేలు, లౌడ్‌స్పీకర్లు ఉపయోగించాలనుకునేవారు సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరిగా పొందాలని ఆమె సూచించారు. అనుమతి లేకుండా శబ్ద పరికరాలు వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఎన్నికలు శాంతియుతంగా, నియమ నిబంధనల ప్రకారం జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని ఎస్సై దివ్య విజ్ఞప్తి చేశారు.


# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి:జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**మహాముత్తారం,డిసెంబర్ 4. ప్రజాజ్యోతి:**
మండలంలోని నామినేషన్ సెంటర్లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా నామినేషన్ సెంటర్ల వద్ద ఉన్న నామినేషన్ వేసే అభ్యర్థులతో మాట్లాడుతూ అందరూ ఎన్నికల నియమావళిని పాటించాలని సూచించారు.ఎన్నికల్లో ఎటువంటి అంతరాయాలు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి అందరూ సహకరించాలని తెలిపారు. మరియు బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి తగు సూచనలు చేసి సిబ్బంది అందరూఅప్రమత్తంగావిధులునిర్వహించాలనిఅన్నారు.ఈకార్యక్రమంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ కాటారం సీఐ నాగార్జున రావు స్థానిక ఎస్ఐ మహేందర్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# బరిలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి

### పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ వేసిన దేవేందర్ రావు



**ఖానాపూర్/డిసెంబర్ 4(ప్రజా జ్యోతి) :**
ఖానాపూర్ మండల వ్యాప్తంగా 21 గ్రామపంచాయతీలలో నామినేషన్లను అధికారులు స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో అశోక్ నగర గ్రామపంచాయతీ జనరల్ సర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా గ్రామానికి చెందిన ఇరుకు దేవేందర్ రావు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయాలకతీతంగా పార్టీలకు కుల సంఘాలకు అతీతంగా అశోక్ నగర్ ప్రజల ఆశీస్సులు అందించాలని గ్రామస్తులను కోరారు. తాను సొసైటీ వైస్ చైర్మన్ గా హోదాలో అవినీతి వెలుగులోకి తెచ్చానన్నారు. అలాగే ఆరు నెలల కాలం వార్డు మెంబర్ గా పనిచేసి, రామాలయం టెంపుల్ స్థలము ఏర్పాటు చేయుటకు కృషి చేశానని తెలిపారు. అశోక్ నగర్ గ్రామ ప్రజలు సర్పంచిగా గెలిపిస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తానని, తన రాజకీయ అనుభవంతో అధికారుల వద్ద మాట్లాడి సమస్యను పరిష్కరించే అనుభవం ఉందన్నారు. గ్రామ ప్రజలు అర్థం చేసుకొని తనని దీవిస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు.

# అసెస్మెంట్ ల కొలతలు పక్కాగా నమోదు చేయాలి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**- హంటర్ రోడ్ ప్రాంతంలో నమోదిత అసెస్మెంట్ కొలతల పరిశీలన**

**వరంగల్ సిటీ, డిసెంబర్ 04(ప్రజాజ్యోతి):** అసెస్మెంట్ ల కొలతలు పక్కాగా నమోదు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం హంటర్ రోడ్ ప్రాంతంలో శ్యాయంపేట జంక్షన్, విల్లాస్ రోడ్, భద్రకాళి బండ్ వైపు వేళ్ళు ప్రాంతాల్లో నమోదు చేసిన అసెస్మెంట్ ల కొలతలను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బల్దియా రెవెన్యూ అధికారులు నమోదు చేసిన కొలతలను కమిషనర్ పునః పరిశీలించి నిర్ధారణ చేసి నమోదు తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి మాట్లాడుతూ నూతన నిర్మిత భవనలకు పర్మిషన్ డాక్యుమెంట్ ను పరిశీలించి అందుకు అనుగుణంగా కొలతలు నమోదు



చేయాలని సూచించారు. ఇట్టి పరిశీలనలో డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఆర్ ఐ రజనీ, వార్డు ఆఫీసర్ శిరీష, బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరలో విద్యుత్ సిబ్బంది కోసం క్యాన్ వాష్ టెంట్లు

**- డీఈ పులుసం నాగేశ్వర రావు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** రానున్న మేడారం మహా జాతర పురస్కరించుకొని నిరంతరం విద్యుత్ సరఫరా చేయడానికి విధులు నిర్వహించే విద్యుత్ శాఖ సిబ్బందికి క్యాన్ వాష్ టెంట్లు ఏర్పాటు చేయబోతున్నారు. సంబంధిత గుత్తేదారు గురు వారం ములుగు జిల్లా కేంద్రం లోని డీఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నమూనా టెంట్లను ములుగు డీఈ పులుసం నాగేశ్వరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహా జాతర సందర్భంగా విపరీతమైన చలితో పాటు వర్షాలు కురిసిన పక్షంలో కట్టుకునే విధంగా గంటలను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.జాతర సందర్భంగా 50 చోట్ల సిబ్బందికి విధులు నిర్వహిస్తారని అన్నారు. ఒక్కొక్క టెంట్ లో పది మంది సిబ్బంది ఉండేవిధంగా అనుకూలంగా ఉంటుందని, ప్రత్యేక ఏర్పాటులో భాగంగా తాత్కాలికంగా మేడారం పరిసర ప్రాంతాల్లో



ఈటెంట్లను ఏర్పాటుచేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వివరించారు.నిరంతరం విద్యుత్ సరఫరా చేయడానికి విధులు నిర్వహించే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకుంటున్నామని నాగేశ్వరరావు తెలిపారు.

# సర్పంచ్ లు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్4:** సర్పంచ్ లు గ్రామాలల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొత్తగా ఏకగ్రీవమైన సర్పంచ్ లకు సూచించారు.గురువారం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను గణపురం మండలం బుద్దారం ఏకగ్రీవ సర్పంచ్ విడిదినేని శ్రీలత – అశోక్, పన్నెండు మంది ఏకగ్రీవ వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా పూల బొకేలు అందించి కలిశారు. అనంతరం ఎమ్మెల్యే సర్పంచ్ లకు శాలువాలు కప్పి, స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యతతో, అభివృద్ధి లక్ష్యంతో ఏకగ్రీవంగా సర్పంచ్ లను ఎన్నుకోవడం సంతోషమన్నారు. ఈ నిర్ణయం గ్రామ సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ప్రజల విశ్వాసాన్ని



నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు, తాగు నీరు, విద్యా, ఆరోగ్య రంగాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో అవసరమైన చోట పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

# ఎలక్షన్ ప్రవర్తన నియమావళి గురించి ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై

**టేకుమట్ల డిసెంబర్ 4 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాలలో పంచాయతీ ఎలక్షన్ ప్రవర్తన నియమావళి గురించి ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై సుధాకర్.ఎవరు సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు పోస్ట్ చేయకూడదు ఎవరి గురించి కూడా కించ పరుస్తూ పోస్ట్ పెట్టరాదు.వివిధ వర్గాలు,మతాల మధ్యలో చిచ్చుపెట్టే విధంగా పోస్ట్ చేయరాదు.అలా చేసినట్లయితే చట్ట ప్రకారం కేసులు నమోదు



చేసి కటిన చర్యలు తీసుకుంటామన్నారు.

# దత్తజయంతి సందర్భంగా సాయిబాబా గుడిలో అన్నదానం

**పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్తన్న**

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 4 :**గణపురం మండల కేంద్రం లోని




సాయిబాబా గుడిలో దత్త జయంతి సందర్భంగా ఎమ్మెల్యే సత్తన్న ప్రత్యేక పూజలు చేశారు ఎమ్మెల్యే ను అన్న దాతలు సన్మానించారు అనంతరం అన్నదానం ఏర్పాటు చేసిన అన్నదాతలు. పొగళ్ల కరుణాకర్ రెడ్డి స్వప్న, కసిరెడ్డి సురేందర్ రెడ్డి రజిత, గురువారం ఉదయం పూజలో పాల్గొన్న భక్తులు కసిరెడ్డి సుదర్శన్ రెడ్డి ప్రసున్న , కసిరెడ్డి వెంకటరమణారెడ్డి సృజన, వేణుగోపాల్ రెడ్డి సంధ్యారాణి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ఐదు సంవత్సరాల జైలు శిక్ష

**ఐదువేల రూపాయల జరిమానా**

**మహాముత్తారం,డిసెంబర్ 4.** ప్రజాజ్యోతిఃహత్యాయత్నం కేసులో



ముద్దాయికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు విధించినట్లు ఎస్ఐ మహేందర్ కుమార్ తెలిపారు.ఎస్ఐ మహేందర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని యమన్ పల్లి గ్రామానికి చెందిన అట్టేం దేవిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన అన్నాయైన అట్టెం దేవేందర్ (21)ను కాటారంలో వెల్డింగ్ పనులు చేసే డోంగ్రి వంశీ తన వెల్డింగ్ షాప్ వద్ద జరిగిన చిన్న గొడవకు డోంగ్రి వంశీ తన అన్న అయిన దేవేందర్ ను ఇనుపరాడుతో కొట్టి చంపే ప్రయత్నం చేయగా దేవేందర్ కు బలమైన రక్త గాయాలు అయ్యాయి.ఈవిషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పుడు ఎస్ఐగా ఉన్న సిహెచ్ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.అనంతరము కోర్టు నందు హత్యాయత్నం నేరం కింద చార్జ్ సీటు దాఖలు చేయగా ప్రభుత్వం తరఫున ఎం.డి రఫిక్ అడిషనల్ పిపి తన వాదనలు వినిపించగా సాక్షాధారాలను పరిశీలించిన అసిస్టెంట్ సెషన్ జడ్జ్ ఏ నాగరాజు గురువారం ముద్దాయి డోంగ్రి వంశీకి ఐదు సంవత్సరాల జైలు శిక్ష మరియు ఐదువేల రూపాయల జరిమానా విధించారు.ముద్దాయిని చర్లపల్లి జైలుకి తరలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ముద్దాయికి శిక్ష పడడంలో ప్రతిభ కనబరిచిన అధికారులందరినీ ప్రత్యేకంగా అభినందించారు.

# బీజేపీలోకి భారీ చేరికలు

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్4:** గణపురం మండలం లక్ష్మారెడ్డి



పల్లెలో గ్రామంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలోకి భారీగా చేరారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సంక్షేమం కోసం బీజేపీ ప్రభుత్వాలు చేస్తున్న సేవలపై విశ్వాసంతో ఈ చేరికలు జరిగాయి.ఈ కార్యక్రమంలోరాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి కొత్తగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి బీజేపీ కండువా కప్పి ఆహ్వానించారు.కీర్తి రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నిజమైన అభివృద్ధిని తీసుకురాగల శక్తి బీజేపీ దేనని, ప్రజల సమస్యలను పరిష్కరించే దృఢ సంకల్పం పార్టీలో ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, అందుకే బీజేపీలో చేరాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.నిషిదర్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మారెడ్డి పల్లెలో పార్టీ బలం నిరంతరంగా పెరుగుతుండటం ఆనందదాయకమని, కొత్తగా చేరిన ప్రతి ఒక్కరు పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయిలో ప్రజలకు చేరవేసి అభివృద్ధి పట్ల కృషి చేయాలని కోరారు.పార్టీలో చేరిన వారు మనోహర్, అనిల్, రాజేష్ నరేష్ అజయ్ రాకేష్ అనిల్ శివ మనోహర్ వేణు అఖిల్ సంజయ్ అనిల్ శ్రీరామ్ నగేష్ సందీప్ మహేష్ రాజు నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాంబయ్య మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ రాసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి) :**
నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేయాలని గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే గా, నేను తెచ్చిన నిధులను ప్రస్తుత ఎమ్మెల్యే మీ ప్రభుత్వం రద్దు చేసింది. గత రెండు సంవత్సరాలుగా నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి నిలిచిపోయింది. రద్దు చేసిన అభివృద్ధి పనులను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ లేఖ విడుదల చేశారు.బహిరంగ లేఖ శ్రీయుత గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గత ప్రభుత్వహయాంలో,శాసనసభ్యుడిగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి విద్య, వైద్యం, సాగు, త్రాగు గ్రామీణ రోడ్లు లాంటి మౌలిక సదుపాయాల కల్పనలో చిత్తశుద్ధితో పనిచేసి అభివృద్ధి చేయడం జరిగింది. మరింత అభివృద్ధి కొనసాగింపులో భాగంగా వందల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి నిధులను నిల్వ ఉంచాను.గత రెండు సంవత్సరాలుగా నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి నిలిచిపోయింది. ప్రస్తుత ఎమ్మెల్యే నిర్లక్షం,ప్రభుత్వ వైఖరి వలన అభివృద్ధి పనులు ముందుకుసాగడం లేదు. నర్సంపేట నియోజకవర్గం అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి చేయాలని నేను తెచ్చిన నిధులను మీ ప్రభుత్వం రద్దు చేసింది.ఆగిపోయిన అభివృద్ధి పనులను కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.రద్దు చేసిన అభివృద్ధి పనుల వివరాలు..నర్సంపేట నియోజకవర్గంలోని 179 గ్రామ పంచాయితీలలో మరియు మున్సిపాలిటీలోని ఆరు వార్డులలో మహిళా సంఘాలకు శాశ్వత భవనాలకు నిధులు మంజూరు చేయడమైనది, ప్రస్తుత ఎమ్మెల్యే గారు వాటిని రద్దు చేశారు.. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు సరిపడా నిధులు మంజూరు చేయడమైనది ,నేడు ఆ నిధులను రద్దు చేశారు.నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలను కలుపుతూ గ్రామాలకు తండాలకు అనుసంధానంగా నూతన బీటి రోడ్లను మంజూరు చేయడమైనది కొన్ని రోడ్లు మెటల్ నిర్మాణం కూడా పూర్తి చేసిన తర్వాత పై రోడ్లన్నింటిని రద్దు చేసినారు. నర్సంపేట నియోజకవర్గం లో వివిధ గ్రామాలలో మండల కేంద్రాలలో గల మసీదులు చర్చిలు దేవాలయాల మరమ్మతులకు నూతన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసాము.వాటిని కూడా రద్దు చేశారు నియోజకవర్గంలోని అన్ని కులాల ఆత్మగౌరవ భవనాల మరియు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నిధుల మంజూరు ఇచ్చి, స్థలాలను కూడా గుర్తించడమైనది . 50 శాతం నిర్మాణాలు జరిగిన వాటినీ నిలిపివేశారు.వ్యవసాయ యాంత్రికరణ కోసం పైలెట్ ప్రాజెక్ట్ గా ఆధునిక యంత్రాలను వ్యవసాయ పనిముట్లను రైతులకు 50 శాతం సబ్సిడీ పైన తక్కువ ధరకు అందే విధంగా 75 కోట్ల తో నిధులు మంజూరు చేసాము .ఇందులో 15 కోట్లు ఖర్చు ఇనవి.దీని ద్వారా 25 వేల మంది రైతులు లబ్ది పొందనున్నారు. ఈ పథకాన్ని కూడా రద్దు చేశారు..హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ మంజూరు చేయడమైనది. దీనికోసం నల్లబెల్లి మండలం కన్నారావుపేట గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 58 లో 54 ఎకరాల భూమి కేటాయించాము, దీనిలో ఎలాంటి పురోగతి లేదు.మున్సిపాలిటీ లో మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేయడం కోసం టి యు ఎఫ్ ఐ డి సి ద్వారా 44 కోట్ల నిధులను నిలువ ఉంచాము రెండు సంవత్సరాలలో కేవలం 20 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు మిగిలిన నిధులను ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు...పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఐదు కోట్లతో ఆడిటోరియం సెంట్రల్ ఏసి నిర్మాణం 90% పనులు పూర్తి అయినవి 10 శాతం పనులను పెండింగ్లో పెట్టి రెండు సంవత్సరాలుగా ప్రారంభానికి నోచుకోవడం లేదు.పట్టణ ప్రజల సౌకర్యార్థం ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టాము, ఇప్పుడు అది అర్ధాంతరంగా నిలిపివేశారు..మాదన్నపేట చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా మార్చాలని ఎనిమిది కోట్ల నిధులు కేటాయిస్తే కేవలం మట్టి పనులను మాత్రమే చేసి బిల్లులను ఎత్తిన ప్రస్తుత ఎమ్మెల్యే మిగతాపనులనుఅసంపూర్తిగా వదిలేసినాడు..నియోజకవర్గంలోని నెక్కొండ మండలంలో ఏరియా హాస్పిటల్ నిర్మించాలని గత ప్రభుత్వంలో నిర్ణయం జరిగింది. తక్షణమే నెక్కొండలో ఏరియా హాస్పిటల్ నిర్మించాలి గ్రామాలలో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే సంకల్పంతో 59 పల్లె దవకానాలను ఇచినం,అందులో 37 చోట్ల పూర్తికాగా,మరో 22 పల్లె దావకానాలను ఏర్పాటుకు కి అనుమతి ఇచ్చాము రెండు సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తున్నారు.గత నెలలో వచ్చిన మెొంథా తుఫానుతో రైతులు సర్వం కోల్పోయారు అధికారులు చేపట్టిన సర్వేలో నష్టాన్ని తక్కువ చూపించి రైతులకు నష్టం చేశారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి రైతుకు నష్టపరిహారం ఎకరాకు 25,000 ఇవ్వాలి.అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ ,రైతు భరోసా పెంపు, రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారెంటీలు 420 హామీలలో భాగంగా మహిళలకు వృద్ధులకు రైతులకు యువకులకు విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా కోరుతున్నాను..గోదావరి జలాలను పాకాల కి మళ్లించి ప్రాజెక్టు పూర్తి చేసి గత ఐదు సంవత్సరాలుగా రెండో పంటకు నీళ్లు ఇచ్చాము. కాల్వల మరమ్మత్తులకై 160 కోట్లతో అన్ని రకాల అనుమతులతో డిపిఆర్ ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉంది వెంటనే మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.పైన తెలిపిన అన్ని రకాల సమస్యలపై ఉమ్మడిగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి అభివృద్ధిని కొనసాగించాలని నర్సంపేట నియోజకవర్గం ప్రజల తరపున కోరుతున్నాంఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, క్లస్టర్ బాధ్యులు కదారి కుమార స్వామి పాల్గొన్నారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవం 2025

**హనుమకొండ, నవంబర్ 04 (ప్రజాజ్యోతి)**
దేశ సరిహద్దుల సంరక్షణలో నిరంతరం అపార త్యాగస్ఫూర్తితో, అత్యంత బాధ్యతతో సేవలందిస్తున్న మన సాయుధ దళాల సంక్షేమార్థం రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏటా పతాక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా సైనికుల కుటుంబాల సహాయార్థం 'సాయుధ దళాల పతాక నిధి' ద్వారా ప్రజల నుండి విరాళాలు సేకరించ బడుతున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా ప్రజలందరూ తమకు సాధ్యమైనంత మేర నిధికి ఉదారంగా విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సైనిక బోర్డు చైర్మన్ పిలుపునిచ్చారు. డిసెంబర్ 5, 2025న వివిధ కళాశాలలకు చెందిన ఎన్‌సీసీ కాడెట్లు పతాకాల విక్రయ కార్యక్రమం నిర్వ హించనున్నారు. కాడెట్లు హుండీ పెట్టెలతో ప్రజలను సందర్శించి పతాకాలను అందజేస్తారు. ప్రతి స్టిక్కర్ ధర రూ. 2, కారు ఫ్లాగ్ రూ. 5గా నిర్ణయించారు. ప్రజలు పతాకం స్వీకరించిన పిదప వారికి వీలైన విరాళాన్ని హుండీలో వేయవచ్చని అధికారులు తెలిపారు. ఇతర దాతలు తమ విరాళాలను డిమాండ్ డ్రాఫ్ట్,చెక్కు రూపంలో డైరెక్టర్, సైనిక్ వెల్ఫేర్, తెలంగాణ, హైదరాబాద్ 500082,పేరుతో చెల్లునట్లు సిద్ధం చేసి, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, హనుమకొండ కార్యాలయానికి పంపవచ్చు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ పక్కాగా జరగాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి సాంబశివరావు**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 04(ప్రజాజ్యోతి):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు గురువారం జిల్లాలోని నెక్కొండ, చెన్నారావుపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పర్యటించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణపై పరిశీలించి పలు సూచనలు చేశారు. గర్భిణీ స్త్రీల నమోదు, వారికి అందిస్తున్న సేవలు ప్రభుత్వ, ప్రైవేటు దావఖానాలలో జరుగుతున్న ప్రసవాల గురించి తెలుసుకొని వాటికి సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రతి గర్భిణీ స్త్రీ సాధారణ ప్రసవము జరిగేటట్టు వారికి వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించవలసిన అవసరము ఉన్నదని తెలిపినారు. వ్యాధి నిరోధక టీకాలు షెడ్యూల్ ప్రకారము అందించి వంద శాతం పూర్తి చేయాలని కోరారు. సంక్రమిత వ్యాధులు అసంక్రమిత వ్యాధులపై ప్రజలలో అవగాహన కల్పించి సిబ్బంది తగిన పరీక్షలు చికిత్సలు అందించి అట్టి వివరాలను ఆన్లైన్లో అప్డేట్ చేయాలని తెలిపినారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు అందరు కూడా తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని తెలిపారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపైన సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకొని పై అధికారులకు తెలియజేస్తామని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెక్కొండ, చెన్నారావుపేట వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు బారీషాక్

**పరకాల, డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి):**



పరకాల నియోజకవర్గం నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కేతాపాక పూలమ్మ , యాకయ్య, నాగరాజు, విష్ణులు నడికూడ మండల బీజేవైఎం నాయకులు కందికొండ కృష్ణకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలోకి చేరడం జరిగింది. వారికి బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్. పగడాల కాళీ ప్రసాద్ రావు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కలెక్టరేట్ లో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి

**హనుమకొండ డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)**




హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతినినిర్వహించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఎస్సి కార్పొరేషన్ ఈడీ బాలరాజు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహ స్వామి, మెప్మా పీడీ జోనా, ఇతర అధికారులతో పాటు కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**శాయంపేట డిసెంబర్ 4 ప్రజాజ్యోతి :**
మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన గుండ బాబురావు కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు, విషయం తెలుసుకున్న తుడుం వెంకటేష్ మృతుడు ఇంటి వద్దకు వెళ్లి తన ప్రగడ సానుభూతి తెలియజేసి, కుటుంబానికి ఆసరాగా 2 వేలు ఆర్థిక సాయం అందించారు. వీరితోపాటు ఎర్ర తిరుపతిరెడ్డి, పసుల ప్రవీణ్, కందగట్ల పాపయ్య, పరమాత్మ,హరి, నరహరి,గజ్జి రమేష్, తుడుం రవీందర్, కొడిమాల రాజేందర్,తుడుం రాజు, లక్ష్మణ్ ఉన్నారు.

## కలెక్టరేట్ లో మాజీ సీఎం రోశయ్య వర్ధంతి

**నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04, (ప్రజా జ్యోతి):**



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతిని నిర్వహించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఎస్సి కార్పొరేషన్ ఈడీ బాలరాజు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహ స్వామి, మెప్మా పీడీ జోనా, ఇతర అధికారులతో పాటు కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ టీంకు టీ షర్ట్స్ పంపిణీ చేసిన అజీజ్ ఖాన్



**హన్మకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04, (ప్రజా జ్యోతి):**
హనుమకొండ కబడ్డీ స్టేడియం లో ఈనెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరగబోయే పురుషుల కబడ్డీ అంతర్ జిల్లాల రాష్ట్ర ఛాంపియన్షిప్ మహబూబ్ నగర్ జిల్లాలో పాల్గొనబోయే జట్లకు టీషర్ట్స్ బహుకరించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమకొండ జిల్లా గ్రంధాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, కబడ్డీ అసోసియేషన్ హనుమకొండ జిల్లా చైర్మన్ సోదా రామకృష్ణ , హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ ఆకుల సారంగపాణి, కబడ్డీ వరంగల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఎండి అబ్దుల్లా ఖాన్ , జాయింట్ సెక్రెటరీ బండారి ప్రభాకర్ , వైస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, జాతీయ క్రీడాకారులు కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అక్రమ్ ఖాన్, జాతీయ క్రీడాకారిణి పెనుకుల రజిత తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులకు పెనుకుల రజిత టీషర్ట్స్ బహుకరించారు.

# ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నామినేషన్ ప్రక్రియ నిర్వహించాలి

## పరకాల ఏసీపీ సతీష్ బాబు



**శాయంపేట డిసెంబర్4 ప్రజా జ్యోతి :**

స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని పరకాల ఏసీపీ సతీష్ బాబు అధికారులకు సూచించారు . గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో జరిగే నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమాలని కచ్చితంగా పాటించాలన్నారు. ఈరోజు నామినేషన్లకి చివరి రోజు కాగా, అభ్యర్థులు ఎక్కువగా నామినేషన్లు వేసే క్రమంలోఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి భద్రత ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. వీరితో పాటు సీఐ రంజిత్ రావు, ఎస్సై జక్కుల పరమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**

**వీడియో కాన్ఫరెన్స్ సమీక్షి ఎన్నికల సంఘం కమీషనర్**




**హనుమకొండ, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి)**
పంచాయతీ ఎన్నికలు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాలపై ఎన్నికల కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదినిమాట్లాడుతూ...వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగేవిధంగా చూడాలన్నారు. ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ స్థానాలకు ఫారం -10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత గ్రామాలలో స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున సంబంధిత రిపోర్టులు టి-పోల్‌లో పెండింగ్ లేకుండా నమోదు చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి వచ్చిన నామినేషన్ లలో వాలిడ్ నామినేషన్ వివరాలు అప్ డేట్ చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఎటువంటి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలలో ఒక్క ఓటు కూడా చాలా ముఖ్యంగా మారుతుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. లా అండ్ ఆర్డర్ అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో అక్రమంగా నగదు, మద్యం, ఆభరణాలను ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తరలించే పక్షంలో నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని అన్నారు.ఈ సందర్భంగా మూడు విడతల నామినేషన్లు, ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు ఉప సర్పంచ్ ఎన్నికల నిర్వహణ, ఎన్నికలకు వినియోగించే బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల కమిషర్ అడిగిన ప్రశ్నలకు హనుమకొండ జిల్లా వివరాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు. హనుమకొండ జిల్లాలో మొదటి, రెండు విడతల్లో నామినేషన్ల స్వీకరణ పూర్తయిందని, మూడో విడత సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. మొదటి విడతలో నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలకు ఉప సర్పంచ్ ఎన్నిక కూడా నిర్వహించామని పేర్కొన్నారు. జిల్లాలో ఐదు సర్పంచులు,153 వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి ఫారం-10 ఇవ్వడం జరిగిందన్నారు. స్టేజ్- 2 ఆర్వోలకు శిక్షణ పూర్తయిందని, రేపటి (శుక్రవారం )రోజున జోనల్ అధికారులకు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ఈ ప్రక్రియను మూడు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఏకగ్రీవ స్థానాలు, అందుకు గల కారణాలు ఏమై ఉంటాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అడిగిన ప్రశ్నకు జిల్లా కలెక్టర్ సమాధానమిస్తూ 95 వార్డులకు సింగిల్ నామినేషన్లు వచ్చాయని, ఇప్పటివరకు 153 వార్డులు ఏకగ్రీవం అయ్యాయని తెలిపారు. ఏకగ్రీవ సర్పంచ్, వార్డు స్థానాలకు డబ్బులతో కానీ, వేలంపాట ద్వారా జరిగినట్లు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు. దీనిపై ఎంపీడీవోలు, ఎంపిఓ, పోలీస్ అధికారులతో వివరణ తీసుకున్నామని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్, సర్వీస్ ఓట్లకు దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరు సదరు చిరునామాలో లేరని, వారి సరియైన చిరునామా ను గుర్తించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు కలెక్టర్ స్నేహ శబరీష్ తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఫోటో వివరాలతో కూడిన ఓటరు స్లిప్పుల పంపిణీని త్వరగా పూర్తి చేయాలన్నారు. మొదటి విడత మూడు మండలాల్లో విధులు నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎంపీడీవో కార్యాలయాల్లో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతి అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, పాల్గొన్నారు.

